# ద్రావిడ విశ్వవిద్యాలయంలో 'జాతీయ ఐక్యతా దినోత్సవం'

**తేది:31.10.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో భారత దేశ ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఆర్.యశోద ఆధ్వర్యంలో 'జాతీయ ఐక్యతా దినోత్సవా''న్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డా.ఎన్.మాధవనాయుడు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య అక్యుటర్‌బాబు పాల్గొని వర్శిటీ మెయిన్ గేటు వద్ద బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో ఐక్యతా ప్రతిజ్ఞను చేయించారు.

ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఆర్.యశోద మాట్లాడుతూ... జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబరు 31న జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దేశ సార్వభౌమత్వం, ఐక్యతను పెంపొందించడానికి అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లోని విద్యార్థులతో జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించడం జరుగుతోందన్నారు. స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషి చేసి సఫలుడైన ప్రముఖుడిగా సర్దార్ వల్లభాయి పటేల్ పేరుపొందారన్నారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుందన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను ఆయన చేపట్టారన్నారు.

అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కలిసి వర్శిటీ మెయిన్ గేటు నుండి భాషా భవనం వరకు ఐక్యతా పరుగును చేపట్టగా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.అవినేని కిషోర్, డా.బి.శ్రీనివాస్, డా.టి.శోభారాణి, బి.ఎన్.కళావతి, బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


DRAVIDIAN UNIVERSITY
NATIONAL UNITY DAY
31st October 2022
NSS CELL


Azadi Ka Amrit Mahotsav
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam Kuppam-517426. Chittoor Dist., A.P
NATIONAL UNITY DAY
31st October 2022
NSS CELL




DRAVIDIAN UNIVERSITY





